
నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం | 31 డిసెంబర్ 2024 | పేజీలు 8

# న్యూ ఇయర్ వేడుకలకు అనుమతుల్లేవ్



నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ : నూతన సంవత్సర వేడుకలకు ఎలాంటి అను మతులు లేవని, ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ కృష్ణకాంత్ సూచించారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 31న రాత్రి పోలీస్ యంత్రాంగం మొత్తం రోడ్లపై బందోబస్తులో ఉంటారన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముఖ్యమైన ప్రదేశాల్లో బందోబస్తు ఉంటుందన్నారు. అర్ధరాత్రి సమయంలో ఆస్పత్రులు, హాస్టల్లో, నివాస ప్రాంతాల్లో బాణాసంచా కాల్చి ఇతరుల ప్రశాంతతకు భంగం కలిగించరాదన్నారు. ద్విచక్ర వాహనాలలో కేకలు వేస్తూ.. అధిక శబ్దాలతో సౌండ్లు వేస్తూ తిరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపార సంస్థలు, ఇతర షాపులు రాత్రి సమయంలో కేటాయించిన సమయా నికి మూసివేయాలన్నారు. నూతన సంవత్సర వేడుకలకు ఎటువంటి అనుమతులు లేవని చెప్పారు. వైన్‌షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి మూసివేయాలని ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు.

- జిల్లాలోని అన్ని స్థానాల్లో టీడీపీ క్లీన్ స్వీప్
- టీడీపీ నాయకుల సమిష్టి కృషి
- నాడు వైసీపీ పదికి 10, నేడు టీడీపీ 8 స్థానాల్లో జయభేరి
- తొలిసారిగా ఎమ్మెల్యేలైన కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రశాంతి, కావ్య కృష్ణారెడ్డి



# చరిత్ర తిరగరాసిన..





నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి 2024 సార్వత్రిక ఎన్నికలు జీవం పోశాయి. నెల్లూరు జిల్లాలోని మొత్తం 8 స్థానాల్లో విజయభేరి మోగించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ కొట్టింది. 2024 తెలుగుదేశం పార్టీకి కొత్త ఊపును.. జోష్‌ను తీసుకుని వచ్చింది.

నెల్లూరు, మేజర్‌న్యూస్ బ్యూరో :

*2019* ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలోని 10 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ ఘోర ఓటమి చెందిన తర్వాత.. కనీసం పార్టీకి భవిష్యత్ కూడా అంధకార పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల్లో ఓటమి తర్వాత అప్పటి వరకు నెల్లూరు జిల్లా టీడీపీలో అత్యంత కీలకంగా బాధ్యతలు చేపట్టినవారు కూడా మొహం చాటేయాల్సిన పరిస్థితి. పార్టీ అత్యంత కడు దయనీయ స్థితిలో ఉన్న పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్‌ను జిల్లా అధ్యక్షులుగా నియమించారు. అప్పుడు నుంచి ఆయన తెలుగుదేశం పార్టీని నెల్లూరు జిల్లాలో బలోపేతం చేసేందుకు తీవ్రంగా కృషి చేశారు. ఒక్కో మెట్టును పేర్చుకుంటూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేశారు. ఎన్నికలకు మరో పదహారు నెలలు ఉందనడంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరడం, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వైసీపీని వీడడంటంతో పాటు అలాగే కీలకమైన సమయంలో ఎంపీ, అప్పటిదాకా -మిగతా 2లో

## అక్రమ కట్టడాలకు..
# కావలిలో కాసుల పంట !




అధికారులకు వాటా ఎంత ?

అక్రమ కట్టడాలు పెరుగుతున్నాయి.. అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి.. ప్రజాప్రతినిధులు అండ.. అధికారులకు కాసులపంట.. అడిగేవారు లేరు.. అడ్డగించేవారూ లేరు.. అడ్డు అదుపూ లేదు.. అడ్డగించుకొనేవారికి అడ్డగించుకొనేంత.. కావలి పట్టణం అక్రమ కట్టడాలతో కుచించుకుపోతోంది. దీంతో ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజీ సమస్యలు.. ఒక్కటి కాదు, అనేక సమస్యలు కావలిని చుట్టుముట్టాయి. *వివరాల్లోకి వెళితే..*

కావలి, మేజర్‌న్యూస్ :

కావలి పట్టణంలో అక్రమ కట్టడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయా.. ? లేక మున్సిపల్ ఉన్నతాధికారుల ఈ కట్టడాల్లో భాగస్వాములై ఉన్నారా.. ? అనేది కావలి పట్టణ ప్రజలకు ప్రశ్నార్థకంగా మారింది. పట్టణంలో ఎక్కడ చూసినా అక్రమ కట్టడాలే కనిపిస్తున్నాయి. విశాలమైన రోడ్లు ఆక్రమిస్తున్నారు. డ్రైనేజీలను సైతం లెక్కచేయకుండా వాటిని ఆ కట్టడాల్లో కలిపేసుకుని చక్కబెట్టుకుంటున్నారు. ఒక బిల్డింగ్ కానీ, ఇల్లు కానీ కట్టడాలంటే మొదటిగా కావలి మున్సిపల్ అధికారులచే టౌన్ ప్లానింగ్ సెక్షన్లో ప్లాన్ అప్లోడ్ చేసుకోవాలి. ఈ ప్లాన్‌లో ప్రభుత్వానికి సంబంధించిన -మిగతా 2లో




# నాణ్యతకు నామాలు !

- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం.. అధికారుల అలసత్వం
- నాశిరకం సిమెంట్.. బూడిదతో కూడిన కంకర
- రూ.6.5 కోట్లకు ఎసరు



2లో..


ఉదయగిరి -నందవరం రహదారి తీరు

ఈ రహదారిలో జిల్లా నలుమూలల నుంచి ఉదయగిరికి వెళ్లాల్సి ఉంది. అయితే ఈ రహదారి అధ్వాన్నంగా తయారై దర్శనమిస్తోంది. అటు ప్రయాణికులు.. ఇటు వాహన చోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రజల అవస్థలు గమనించిన ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులు నత్తనడకన సాగిస్తూ.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీనిపై అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నాశిరకం సిమెంటు, బూడిదతో కూడిన కంకరను ఉపయోగిస్తుండడంతో పలువురు నాణ్యతకు నామాలు పెడుతున్నారని విమర్శిస్తున్నారు. *- వివరాల్లోకి వెళితే..*

# నాణ్యతకు నామాలు !

- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం.. అధికారుల అలసత్వం
- నాశిరకం సిమెంట్.. బూడిదతో కూడిన కంకర
- రూ.6.5 కోటికి ఎసరు
- ఉదయగిరి -నందవరం రహదారి తీరు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఏపీలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధ్వా న్న స్థితిలో ఉన్న ఆర్అండ్‌బి, గ్రామీణ రోడ్లు నాణ్యత ఉండేలా రోడ్లు వేసి త్వరగా పూర్తి చేయాలని నిధులు మంజూరు చేసింది. కానీ మండలంలోని నంద వరం కూడలి నుండి ఉదయగిరి వెళ్లే




రహదారి గుంతలు ఏర్పడి అధ్వాన్నంగా తయా రైంది. ఈ రోడ్డుకు రూ.6.5 కోట్లు మంజూరు చేసినా.. కాంట్రాక్టర్ అసమర్ధత వల్ల వేసిన ప్యాచ్‌వర్క్ వర్షాలకు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డాయి. అలాగే చినమాచనూరు బస్టాండ్ సెంటర్లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టా రు. కానీ అధికారులు, కాంట్రాక్టర్ పర్యవేక్షణ లోపంతో సిమెంట్ తగ్గించి, నాశిరకం సిమెంట్ వాడుతూ బూడిదపొడి వేసి పనులు చేస్తున్నారు. కూలీలు వారి ఇష్ట ప్రకారం చేస్తున్నారు. అధికా రులకు పలుమార్లు చెప్పినా.. పత్రికల్లో వార్తలు ప్రచురించినా.. స్పందన కరువైందని రహదారి వెంబడి ఉన్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిమెంట్ రోడ్డు వేసినా.. క్యూరింగ్ సరిగా చేయడం లేదు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ వద్ద అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణ లు లేకపోలేదు.

ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనాదారులు తదితరులు కోరారు.



# రెవెన్యూ సదస్సులో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి


**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వావింటపర్తి గ్రామ రెవెన్యూ సదస్సుకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించినా, అక్కడ వచ్చే అర్జీలన్నీ జగనన్న భూముల రీ సర్వే పైనేనన్నా రు. ఎవరికైనా సమస్యలుంటే రెవెన్యూ కార్యాలయంలో అర్జీలు పెట్టుకొని సమస్యలు తీర్చుకుంటామని, జగనన్న రీసర్వే చేసి లేని సమస్యలు సృష్టించా రన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. పాసుబుక్కులపై, సర్వే రాళ్లపై వైఎస్ జగన్ బొమ్మలు ముద్రించడానికి కోట్లు ఖర్చు పెట్టారని, అలాగే గత ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు విషయంలో 30 ఏళ్లకు తనకా పెట్టి వ్యవస్థల్ని నిర్వీర్యం చేశా రన్నారు. ఒక్కో ఎమ్మెల్యే 200 ఏళ్ల వరకు సరిపడా ఆస్తులు సంపాదించా రన్నారు. జగనన్న ప్రజాధనం వందల కోట్లు పెట్టి ప్యాలెస్‌లు నిర్మించారన్నా రు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు,



పులిపాటి వెంకటరత్నం నాయుడు, నెల్లెం పెంచలయ్య, జమీర్, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, తహసిల్దార్ శివ బాలకృష్ణయ్య, ఎంపీడీవో నరసింహా రావు, ట్రాన్స్‌కో డీఈ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ డీఈ జహీరుద్దీన్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని ప్రాంతాల్లో
# వీధి దీపాలు ఏర్పాటు

**నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ సూర్య తేజ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభా గం సమావేశ మందిరంలో నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ అర్జీదా రుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరవ్యాప్తంగా రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్‌కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమ యంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. విభాగాల వారీగా అప్స్ 2, ఇంజనీరింగ్ 9, హౌసింగ్ 30, పబ్లిక్ హెల్త్ 1, టౌన్ ప్లానింగ్ 4.. మొత్తం 46 ఫిర్యాదులను అందుకున్నారు. అనంతరం కమాండ్ కంట్రోల్ విభాగంలో జరుగుతున్న సీసీ కెమెరాల పర్యవేక్షణను కమిషనర్ పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేయడాన్ని గమనించిన కమిషనర్.. వెంటనే తొల గించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ ఎస్ఈ రామ్‌మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డీసీపీ పద్మజ, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# చరిత్రను తిరగరాసిన 2024

*(మొదటి పేజీ తరువాయి)*



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగు దేశం పార్టీలోకి రావడంతో జిల్లా తెలుగుదేశం పార్టీ రెట్టించిన ఉత్సాహంతో సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొంది. జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితోపాటు ఇద్దరు ఎమ్మెల్యేలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయ డంతో ఇక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోలుకోలేక చతికిలపడింది. మరోవైపు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలుగా ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, బీద రవిచంద్ర తదితరులు ఎన్నికల వ్యూహాలను చక్కగా రచించ డంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మొత్తం 8 స్థానాల్లో (ఆత్మకూరు, ఉదయగిరి. కావలి, కోవూరు, కం దుకూరు, నెల్లూరు గ్రామీణ, నెల్లూ రు పట్టణ, సర్వేపల్లి నియోజక వర్గాలు) 8 స్థానాలు జయభేరి మోగించింది. 2024 సంవత్సరం తెలుగుదేశం పార్టీకి అత్యంత కలిసి వచ్చిన సంవత్సరం గా చెప్పొచ్చు. ఓ దశలో నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఇకలేదనుకున్న పరిస్థితుల్లో 2024 తెలుగుదేశం పార్టీకి అఖండ విజయాన్ని అందిం చింది. 2024 ఎన్నికలు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తదితరులకు కూడా కలిసి వచ్చింది. వారు తొలిసారిగా చట్టసభల్లో



అడుగు పెట్టారు. ఇక మంత్రి పొంగూరు నారాయణ 2024 ఎన్నికల్లో నేరుగా ప్రత్యక్ష రాజకీ యాల్లో తొలిసారి ఎమ్మెల్యే స్థానా నికి పోటీపడి అఖండ విజయం సాధించారు. 2024 సంవత్సరం టీడీపీకి సువర్ణ సంవత్సరంగా జిల్లాలో నిలిచిపోయింది.

# అక్రమ కట్టడాలకు.. కావలిలో కాసుల పంట

*(మొదటి పేజీ తరువాయి)*

నియమ నిబంధనలు ఉంటాయి, కానీ బిల్డింగ్ యజమానులు ఆ నియమ నిబంధనలను తుంగలో తొక్కి వారి ఇష్టానుసారంగా ఈ కట్టడాలను కొనసాగిస్తున్నారు. రోజురోజుకీ కావలి పట్టణంలో పెరుగుతున్న జనాభా ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ అధికారులు మలుచుకోవడం లేదు. ఈ అధికారులు మాకెంత ఇస్తావు.. ఈ ప్లాను మీకు ఇస్తాం.. అంటూ అధికారులు అవినీతికి తొత్తులుగా మారుతూ, నిరంతరం కావలి పట్టణంలో ఎక్కడ చూసినా అక్రమ కట్టడాలు, ఆక్రమిత ప్రదేశాలు ఎక్కువైపోయాయి. గత ప్రభుత్వంలో ఈ అక్రమ కట్టడాలు ఎక్కువయ్యాయి. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం లో ఆక్రమణలను కట్టడి చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అవినీతి రహిత పాలన అందించాలని ఎంతో తాపత్రయ పడుతుంటే, అధి కారులు మాత్రం దానికి భిన్నంగా ఉన్నట్లు సమాచా రం. కావలి పట్టణంలోని క్రిస్టియన్ పేట, కోపరేటివ్ కాలనీ, పాత ఊర్లో, వెంగయ్యగారి పాలెం రోడ్డులో ఎన్నో ఆక్రమణ కట్టడాలు రోజు రోజుకీ విపరీతంగా పెరిగిపోతున్నాయి. అధికారులు మౌనంగా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని ప్రజలు, ప్రజా సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ కావలి పట్టణంలోని ఈ ఆక్రమణలను నిరోధించే ఉన్నత అధికారులే ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతుం టే.. మరి కావలి పట్టణాన్ని కనక పట్టణంగా చేయాల



నుకునే కావలి ఎమ్మెల్యేకు ఇది ఒక సవాల్‌గా మారిందని పట్టణంలో ప్రజలు చర్చించుకుంటు న్నారు. ఇలాంటి అధికారులపై విజిలెన్స్, సీబీఐ ఎందుకు చర్యలు చేపట్టడం లేదని.. వారేమైనా ఇందులో భాగస్వాములుగా ఉన్నారా.. అనే అను మానం ప్రజల్లో వ్యక్తం అవుతుండడం విశేషం. ఈ అక్రమ కట్టడాలపై ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని రోడ్లు, డ్రైన్లు అన్యాక్రాంతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# 'న్యూ ఇయర్'లో సైబర్ నేరగాళ్ల వలకు చిక్కకండి

- శుభాకాంక్షల పేరుతో మోసాలకు తెర తీస్తున్న కేటుగాళ్ళతో జాగ్రత్త
- ఆకర్షణీయ సందేశాలు తయారు చేసుకోవచ్చని ఊరిస్తూ పంపే లింకులు నొక్కొద్దు
- ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నౌరాజ్




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి పండగను, సందర్భాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్న సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం 'న్యూ ఇయర్ శుభాకాంక్షల' పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సిద్ధమవుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నౌరాజ్ అన్నారు. సోమవారం బుచ్చిరెడ్డి పాలెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో పొదలకూరు ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నౌరాజ్, కార్యదర్శి ఎస్.కే అహ్మద్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రకరకాల చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని సెల్‌ఫోన్లకు సందేశాలు వస్తున్నాయని, పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆర్బీఐ వారి సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు బ్యాంక్ సేవలు, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రకాల బ్యాంకు పథకాలు, సేవల పై సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన పోస్టర్లు చూపరులను ఆకొట్టుకున్నాయి. సంస్థ రిసోర్స్ పర్సన్ కె.వెంకటేశ్వర్లు, ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పొదుపు అవసరం, సైబర్ నేరాలపై బ్యాంక్ ప్రతినిధులమంటూ అపరిచితుల నుంచి వచ్చే మేసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ, డెబిట్ కార్డుల పిన్, సీవీవీ వంటి నంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. అలాంటి గోప్యతా వివరాలను బ్యాంకులు అడగవని గుర్తించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతాదారులకు అందిస్తున్న ప్రత్యేక పథకాలు, సేవలను ఖాతాదారులకు వివరించారు. వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలను ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఓ శైలమ్మ, పొదుపు మహిళలు, బ్యాంకు ఖాతాదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# గంధమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం అనిమడుగులో జరిగిన శ్రీ శ్రీ నాగూర్ మీరాస్వాముల వారి గంధం మహోత్సవ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ఆశీస్సులు అందుకున్నారు. అనిమడుగు హాజరైన ఎమ్మెల్యేకు దర్గా కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు నిర్వహిస్తున్న ఈ పండుగ కార్యక్రమంలో అన్ని వర్గాల వారు పాల్గొని మీరాస్వాముల వారిని దర్శించి వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా జరుగుతుందని తెలిపారు. తన రాజకీయ జీవితానికి నాంది పలికింది ముస్లింలని తెలిపారు. గత సంవత్సరం ఇదే సమయంలో ఈ దర్గాకు వచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించ వలసినదిగా కోరానని తెలిపారు. మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేశారని, మీ ఇంటి బిడ్డగా మీ గ్రామాన్ని నియోజకవర్గాన్ని కాపాడుకోవడానికి ఏ సమస్య వచ్చిన నేను నిలబడడానికి ఎప్పుడు సిద్ధమని తెలిపారు. నలుగురు మెచ్చే విధంగా ఉండాలని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలని తెలిపారు. పరిశ్రమ పరిశ్రమల రాక కారణంగా భూములు కోల్పో వలసి వస్తే గ్రామంలోని ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా మీ ముందు నేను నిలబడతానని సరైన నష్టపరిహారం లభించే వరకు పోరాడుతానని ఉద్యోగాలు లభించేలా చూస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు సంవత్సరంలోపు నిర్మిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్లపై కనిపించే అన్ని పశువులను గోశాలకు తరలిస్తాం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, రోడ్లపై సంచరించే అన్ని పశువులను తప్పనిసరిగా గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ హెచ్చరించారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ధనలక్ష్మీపురం, మద్రాస్ బస్టాండ్, పత్తే ఖాన్ పేట ప్రాంతాలలో రోడ్లపై సంచరిస్తున్న 4 పశువులను సోమవారం పట్టుకుని గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, పురపాలక పట్టణ శాఖ మాత్యులు డాక్టర్ పి.నారాయణ, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజల ఆదేశాల మేరకు నగరంలోని అన్ని ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ లను నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అర్ధరాత్రి పూట కూడా స్పెషల్ డ్రైవ్ లను నిర్వహించి పశువుల సంచారంపై నిఘా ఉంచుతామని తెలిపారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు.

# అంసపూర్తిగా వేలంపాట




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ పావులూరి సా మ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించిన బస్టాండ్‌లో వాహనాల రుసుం వసూళ్ల వేలంపాట అసంపూర్తిగా ముగిసింది. ఎంపీడీవో అప్పాజీ, పంచాయతీ ఈవో కరీముల్లాలు వేలంపాట నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలంపాటలో యాస్మిన్ రూ.2లక్షలకు పాట దక్కించు కొన్నారు. అయితే ఉప సర్పంచ్ షేక్ ముర్తుజాహుస్సేన్ తాను ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొంటాననడంతో అధికారులు సమయ ముగిసిందని నిరాకరించారు. అలాగే సర్పంచ్ సామ్రాజ్యం కూడా పాట రద్దు చేస్తున్నట్లు తెలిపి అక్కడ నుంచి వెళ్లిపోయారు. దీంతో అధికారులు విషయాన్ని ఆత్మకూరు డీఎల్‌పీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పంచాయతీ పాలకవర్గ అత్యవసర సమావేశాన్ని మంగళవారం నిర్వహించి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించినట్లు అధికారులు తెలిపారు.

# హోంమంత్రి అమీషా రాజీనామా చేయాలి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమీషాను వెంటనే రాజీనామా చేయాలని తాళ్లూరి మాలాద్రి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని కేంద్ర హోంశాఖ మంత్రి అమీషాను తక్షణం మంత్రి వర్గం నుండి తొలగించాలని కేంద్ర ప్రభుత్వన్ని సీపీఎం, సీపీఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. భారతదేశంలో ఎక్కడ కూడా తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావి మాల్యాద్రి, అంటూ నీ బాబు, దమ్ము దర్గా బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు సకాలంలో చెల్లించండి..

### మెరుగైన పాలనకు సహకరించండి : మున్సిపల్ కమిషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాల తో వర్ధిల్లాలంటూ మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక కాన్ఫరెన్సు ఛాంబర్‌లో ఆయన పలు అంశాలపై విలేకర్లతో మాట్లాడుతూ.. ముందుగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. కొత్త సంవత్సరంలో మరింత మెరుగైన పాలనకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలని, కాళీ స్థలాల పన్ను చెల్లించడం తోపాటు ఇరుగు పొరుగు వారికి ఇబ్బంది లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కొత్త నిర్మాణాలకు సంబంధించి ప్లాన్ అప్రూవల్స్ తీసుకోవాలన్నారు. స్వచ్ఛ భారత్ లక్ష్యాల మేరకు ప్రతి గృహస్థులు వ్యర్థాలను ఇంటింటికి వచ్చే తమ సిబ్బందికి అందజేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతూ ఉల్లంఘిస్తే చట్టపర చర్యలు ఉంటాయని అన్నారు. దీర్ఘకాలిక ఆస్తిపన్ను బకాయదారులపై చట్టపర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కొత్త సంవత్సరంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆకాంక్షల మేరకు సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# కోవూరు బీజేపీ మండల అధ్యక్షులుగా సుబ్బారావు



**కోవూరు, మేజర్‌న్యూస్ :** బీజేపీ మండల అధ్యక్షుడు బరిలో పోలిశెట్టి వెంకటసుబ్బారావు, కనిశెట్టి మురళి పోటీలో నిలవగా మండల నాయకులు పోలిశెట్టి వెంకటసుబ్బారావుకు 29 మంది సభ్యులు చేతులు ఎత్తి అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. కనిశెట్టి మురళికి ఒకరు చెయ్యి ఎత్తారు. అనంతరం అధిక మెజార్టీతో పోలిశెట్టి వెంకటసుబ్బారావు కోవూరు బీజేపీ మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారిగా విచ్చేసిన కందికట్ల రాజేశ్వరి అధ్యక్షున్ని ప్రకటించారు, అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినటువంటి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి చక్రవర్తి కోవూరు మండల పట్టణ బీజేపీ అధ్యక్షులు వంశీ, బీజేపీ మండల నాయకులు బూత్ అధ్యక్షులు మహిళ నాయకులు వల్లెపు ఝాన్సీ, పసుమర్తి షాలిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి మండలంలోని ఏడు జిల్లా పరిషత్ పాఠశాలలు, మోడల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తయారుచేసిన పరికరాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఎం.జ్యోతి, డి.సాయిప్రసాద్‌లు సైన్స్ ఫెయిర్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ వ్యక్తిగత విభాగంలో గుంపర్లపాడు జడ్పీ హైస్కూల్‌కు చెందిన షేక్. సైరాబాను గ్రూప్ విభాగంలో చిరమణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డి హర్షవర్ధన్, కె.మలాస్ కుమార్‌లు ఉపాధ్యాయ విభాగంలో చిరమణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ వీవీ నరేంద్ర విజేతలుగా నిలవడం జరిగినది ఈ మేరకు మండల స్థాయిలో ఎంపికైన వారుజిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నందు పాల్గొననున్నట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు ఎం.జ్యోతి డి.సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్ని హైస్కూళ్ళకు చెందిన సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘ సభ్యులకు శిక్షణ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండల కేంద్రంగా ఏర్పాటు చేయబడుతున్న గాడ్ ఫ్రై వ్యవసాయ అనుబంధ ఉత్పత్తిదారుల సహకార సంఘ సభ్యులకు జిల్లా సహకార శాఖ అధికారి బి.గుర్రప్ప తన కార్యాలయంలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంగా ఏర్పాటు చేయబడుతున్న ఆర్గానిక్ రైతు ఉత్పత్తి దారుల సహకార సంఘ సభ్యులు సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న ఈ వ్యవసాయ ఉత్పత్తిదారుల సహకార సంఘం వల్ల దగదర్తి మండల పరిధిలోని గ్రామాలలో ఆర్గానిక్. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో రైతులకు అలవాటు చేసి వ్యవసాయంపై పెట్టుబడి తగ్గించి అధిక దిగుబడులు సాధించడం జరుగుతుందన్నారు. రసాయనిక ఎరువులలో క్రిమిసంహారక మందులు వాడకుండా కేవలం సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటల దిగుబడి పెరగడమే కాకుండా సురక్షిత ఆరోగ్యకరమైన వరి ధాన్యం, కూరగాయలు ఈ సంఘం ద్వారా జరప పడుతుందన్నారు. ప్రస్తుతం సంఘ సభ్యులు అందరూ తమ పొలము నందు సేంద్రియ, వ్యవసాయ పద్ధతులు పాటిస్తున్నారని ఈ సంఘం వల్ల పంటల సస్యరక్షణ పంటలు కొనుగోలు ప్రాసెసింగ్ మార్కెటింగ్ అన్ని సంఘం ద్వారానే జరపబడునని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఉమామహేశ్వరి, సీనియర్ ఇన్స్‌ఫెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యుటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల సన్నాహక ర్యాలీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయఫెడరేషన్ (యుటీఎఫ్) స్థాపించి 50 సంవత్సరాలైన సందర్భంగా జనవరి 5, 6, 7, 8 తేదీల్లో నిర్వహించనున్న స్వర్ణోత్సవ మహా సభలను విజయవంతం చేసేందుకు సన్నాహక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆత్మకూరులో పెద్దఎత్తున మోటర్‌బైక్‌ల ర్యాలీతో ప్రచార జాత నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో ఉపాధ్యాయులను చైతన్యవంతులను చేయడానికి యుటీఎఫ్ ప్రచారజాత ప్రారంభించామని నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రచారజాత సోమవారం ఆత్మకూరుకు చేరుకోగా నెల్లూరు-ముంబాయి రహదారిపై బైపాస్‌రోడ్డువద్ద శ్రీఅభయాంజనేయ స్వామి విగ్రహంవద్ద స్తానిక యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అక్కడనుండి యుటిఎఫ్, సిఐటియు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మోటర్‌బైక్ ర్యాలీ నిర్వహించారు. స్తానిక మున్సిపల్ బస్టాండు వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. నాయకులు వి.వి.శేషులు, చలపతిశర్మలు మాట్లాడుతూ.. యుటీఎఫ్ స్థాపించిన నాటినుండి ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ సమస్యలను పరిష్కరిస్తూ ఉపాధ్యాయుల అభిమానం చూరగొని లక్షకుపైగా సభ్యత్వం కలిగి ప్రజాదరణ పొందామన్నారు. యుటిఎఫ్ వ్యవస్థాపకులు చెన్నుపాటి లక్ష్మయ్య, రామిరెడ్డి, అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నంతదితరుల ఆశయాలను సాధించే దిశగా అందరం కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, గత ప్రభుత్వం వ్యవస్థను నిర్వీర్యంచేసేలా ఇచ్చిన జివో 117ను రద్దుచేయాలని వారు కోరారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాల బోధన నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్‌సి బకాయిలు, డిఏలను వెంటనే చెల్లించాలని, 12వ పిఆర్‌సికి కమిటీని వేయాలని, బకాయిలు చెల్లించని పక్షంలో సాధించుకోవడానికి అవసరమైతే ఉద్యోగసంఘాలతో కలిసి పోరాటాన్ని సాగిస్తామన్నారు. ర్యాలీ అనంతరం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం వద్ద మొట్టమొదట యుటిఎఫ్ సభ్యత్వం పొందిన సుధాకర్, శ్రీరాములు, ఎల్.కె.ప్రసాద్‌లు యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. జనవరి 5నుండి 8వ తేదీ వరకు జరిగే యుటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలకు పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ జిల్లా, డివిజన్, మండల నాయకులకు జిల్లా కార్యదర్శి ఎం.గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పార్లమెంట్లో కేంద్ర హెూమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్బీఆర్ అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మసీద్ కాంప్లెక్స్ సెంటర్లో నినాదాలతో కూడిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి దేశానికి సేవలందించిన మహెూన్నత వ్యక్తన్నారు. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. ఇదే తరహాలో అంబేద్కర్ పై విషం కక్కితే పేద, బడుగు, బలహీనవర్గాలు, ప్రజాసంఘాలు ఏకమై ఉద్యమించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా అమిత్ బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాతతత్వ పార్టీకు అనుబంధ పార్టీ లుమద్దతుఉప సంహారించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కోడె రమణయ్య, ఎంపిటిసి విజయమ్మ ఆర్.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 48వ డివిజన్‌లో ఇటీవల మృతి చెందిన వైసీపీ కార్యకర్త గుణపాటి పద్మ నివాసానికి సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెళ్లి పద్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. పద్మ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# సైన్స్‌తోనే దేశాభివృద్ధి : బి.శ్రీనివాసులు





**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** సైన్స్ అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని ఐఎఫ్ఎస్ ఆఫీసర్ బి.శ్రీనివాసులు అన్నారు. ఆయన సోమవారం మర్రిపాడులో జరిగిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైన్స్ వల్లనే నేడు మానవ జీవితం సుఖమయం అయిందనీ, విద్యార్థులు విజ్ఞాన శాస్త్రంపై మరింత మక్కువ ఏర్పరచుకొని రాబోయే రోజుల్లో గొప్ప శాస్త్రవేత్తలుగా రాణించి దేశానికి సేవ చేయాలని అన్నారు. విద్యార్థులకు మంచి మోటివేషన్ ఇవ్వడం వలన వారు సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారని, అందులో భాగంగా తాను సమయం దొరికినప్పుడల్లా పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తున్నానని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీ రామ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో.. నెత్తురోడిన 2024





▶ 21ప్రమాదాలు, 9మంది మృత్యువాత ▶ ఏడాదిలో 180కేసులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో 2024లో రోడ్డుప్రమాదాలు 21జరగ్గా 9మంది మృత్యువాతబడ్డారు. ఈ ఏడాది రోడ్డు నెత్తురోడింది. 9మంది మృతిచెందగా దాదాపు 35మంది క్షతగాత్రులయ్యారు. అధికంగా నెల్లూరు-ముంబాయి రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈరోడ్డు విశాలంగా ఉండడంతో వాహనాలు అమితవేగంతో నడుపుతుంటారు. అయితే మధ్యలో డివైడర్లులేనందున తరచూ ప్రమాదాలు జరుగుతుండగా కొందరు మృతిచెందడం, మరికొందరు క్షతగాత్రులుగా హాస్పిటల్స్‌లో చికిత్సలు పొందడం జరిగింది. ఆత్మకూరు మండలంలో 2024 సంవత్సరం పరిశీలిస్తే మొత్తం 180కేసులు నమోదయ్యాయి. అందులో ఒకటి హత్యకేసుకాగా, 3హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. ఒక అత్యాచారకేసు, 14చోరీ కేసులు, 20ఘర్షణ కేసులు, 2గంజాయి కేసులు, 3ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు, 15అక్రమ ఇసుకతరలింపు కేసులు, 10 అక్రమమద్యం కేసులు, 88ఆత్మహత్యలు, కుటుంబకలహాలు, భూతగాదాలు తదితర కేసులు నమోదయ్యాయి. మండలంలోని అప్పారావుపాలెంలో అక్రమసంబంధం కారణంగా ఓ మహిళ ఓ యువకుడిపై యాసిడ్‌పోయగా ఆయన మృతిచెందాడు. అయితే పోలీస్ అధికారులు, సిబ్బంది మాత్రం నిందితులను గాలించి స్వల్పకాలంలోనే పట్టుకొని అరెస్టులు చేయడం, చోరీకేసుల్లో రికవరీలు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు మాత్రం ఒక్క ఆత్మకూరు మండలంలోనే 21దపాలు జరగడం, 9మంది మృత్యువాత బడడం, అనేకమంది గాయాలపాలుకావడం జరిగింది. అప్పటికీ పోలీసులు అక్కడక్కడా వేగనిరోధకాలు ఏర్పాటు చేశారు. కానీ ఇంతటి రద్దీగా ఉండే జాతీయ రహదారికి డివైడర్లు ఏర్పాటు చేయకపోవడం ప్రమాదాలకు మూలకారణంగా అందరూ భావిస్తున్నారు. ప్రభుత్వాలు నెల్లూరు-ముంబాయి రహదారికి డివైడర్లు ఏర్పాటు చేయడం తదితర భద్రతాచర్యలు తీసుకోనకపోవడం పట్ల సర్వత్రా విర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రానున్న నూతన సంవత్సరంలోనైనా రోడ్డు ప్రమాదాలు తగ్గాలని ఆశిద్దాం.

## యుటీఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రధం చేయండి

**రాపూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జనవరి 5, 6, 7, 8 తేదీలలో కాకినాడలో జరుగుతున్న స్వర్ణోత్సవ మహాసభలలో భాగంగా ప్రచార జాత సోమవారం ఉదయం 8 గంటలకు రాపూరు మండలానికి చేరుకుంది. ఆ ప్రచార జాతకు మండల,జిల్లా నాయకులతో స్వాగతం పలికిన రాపూరు యుటీఎఫ్ కార్యాలయం నందు పతాక ఆవిష్కరణతో నెల్లూరు జిల్లాలో ప్రచార జాతను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వీవీ శేషులు, ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, జిల్లా కార్యదర్శి బాలు పాల్గొన్నారు. యుటీఎఫ్ రాపూరు గౌరవాధ్యక్షులు పి.హరిప్రసాద్ రెడ్డి పతాక ఆవిష్కరణ చేయగా, జిల్లా కళాకార బృందం పార్వతీశం, సుబ్రమణ్యం ఉద్యమ గీతాలతో అలరిస్తూ మండల కార్యకర్తలు, ఉపాధ్యాయులు బైకు ర్యాలీగా ఆర్టీసీ కాంప్లెక్స్ చేరడం జరిగింది. అక్కడ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ మాట్లాడుతూ.. జనవరి 5, 6, 7, 8 తేదీల్లో కాకినాడలో యుటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు జరుగుతాయని ఆ సందర్భంగా జరిగే ప్రచార జాతాల్లో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్నాయని, అలాగే ఎక్కువ మంది కాకినాడకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో వివిధ ప్రముఖులతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ




సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ బి.వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ ఆర్.శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు ఆర్.రవికాంత్, ప్రధాన కార్యదర్శి ఎ.శివసాయి, కోశాధికారి కె.వి.బి ప్రసాద్, మండల నాయకులు కె.నాదానందరావు, సి.హెచ్ సుందరయ్య, మహిళా కార్యకర్తలు ఎస్.సౌభాగ్యవతి, అరుణమ్మ, సుప్రియ, సుమలత, స్వాతి, సుగుణమ్మ, అఖిల పాల్గొన్నారు. మండల నాయకులు బి.అంకయ్య, కె.వెంకటేశ్వర్లు, జి.పెంచల నర్సయ్య, బి.వెంకటేశ్వర్లు, సేఖర్ బాబు, డి.రాజేష్, జె.కళ్యాణ్ తేజ,ఆర్.సుబ్రమణ్యం, ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సైన్స్ ఫేయిర్‌ను పరిశీలించిన ఎంఈఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను సోమవారం ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్స్ ఫెయిర్ నందు పాల్గొన్న అన్నీ ఉన్నత పాఠశాలల విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను అభినందించారు. సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులలో దాగి ఉన్న అంతర్గత సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఉపాధ్యాయుల మార్గదర్శంతో విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ సైన్స్ ఫేర్ నందు వ్యక్తిగత విభాగంలో జిల్లా ఉన్నత పాఠశాల గడ్డం వారి పల్లి కి చెందిన పదవ తరగతి విద్యార్థి ఎన్ రంగసాయి, సమూహ విభాగంలో కూడా జిల్లా ఉన్నత పాఠశాల గడ్డం వారి పల్లికి చెందిన జి.బాలచంద్ర, బి.చమన్ చౌదరి, ఉపాధ్యాయ భాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరికి చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎస్‌కేజె జువేరియా ప్రథమ బహుమతులు సాధించి జిల్లా స్థాయిలో జరుగు సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక కాబడ్డారని తెలియజేశారు. విద్యార్థులను జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక చేయడంలో పాల్గొన్న జూరీ కమిటీ సభ్యులు ఏఆర్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, లెక్చరర్‌లకు మండల విద్యాశాఖ అధికారి కృతజ్ఞతలు తెలియజేశారు.

## హద్దు మీరితే సహించం : ఎస్ఐ వెంకట రాజేష్



**రాపూరు, మేజర్‌న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, సంబరాల పేరుతో హద్దు మీరితే సహించే ప్రసక్తే లేదని రాపూరు ఎస్సై వెంకట రాజేష్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరం వేడుకలకు సంబంధించి ఆయన పలు సూచనలు చేశారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్పెషల్ డ్రైవ్ చేపట్టి ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని జనాలు ఎక్కడా గుంపులు గుంపులుగా ఉండరాదని 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ వాహనాలు, నడుపుతూ పట్టుబడితే జైలు శిక్ష పడుతుందన్నారు. రాపూరు పట్టణంతో పాటు జాతీయ రహదారి కూడలి ప్రాంతాల్లో పోలీసుల పహారా ఉంటుందని తెలిపారు. పోలీసులకు సహకరించి నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ వెంకట రాజేష్ సూచించారు.

## పోలేరమ్మ జాతరకు స్పెషల్ బస్సులు

### ఈ అవకాశాన్ని వినియోగించుకోండి ఆర్టీసీ డీఎం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం అల్లూరు మండలంలో జరుగుతున్న పోలేరమ్మ జాతరకు భక్తులు ఇబ్బంది పడకుండా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి డిపో నుండి అల్లూరుకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కావలి ఆర్టీసీ డి.యం.రాపూరు శ్రీనివాసులు భక్తులకు కావలి డిపో నుండి అల్లూరు జాతరకు వెళ్లేందుకు స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. కావున అల్లూరు పోలేరమ్మ జాతరకు వెళ్ళు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని వారు కోరారు.

## పొగాకురైతులు తగిన మెళుకువలు పాటించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వర్జీనియా పొగాకు సాగుచేసే రైతులు తగిన మెళుకువలు పాటించాలని డీసీ పల్లి పొగాకువేలంకేంద్ర సూపరింటెంట్ రాజశేఖర్ కోరారు. సోమవారం ఆత్మకూరులో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పొగాకురైతుల అవగాహన సదస్సు నిర్వహించగా రాజశేఖర్ పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన పొగాకు పండించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. నిర్ణీత నిబంధనల ప్రకారం పొగాకు సాగుచేయాలని, ఎరువుల వినియోగం, సస్యరక్షణ పట్ల తగిన సూచనలు, సలహాలను పొందాలని ఆయన కోరారు. పొగాకు దిగుబడి కూడా ఇచ్చిన పరిమితిమేరకే పండించాలని ఆయన పేర్కొన్నారు. పొగాకు సాగు బోర్డు నిబంధనల మేరకు చేయాలని, నాణ్యమైన పొగాకు పంటకు తగిన గిట్టుబాటు ధరలబించేందుకు తమవంతుగా కృషిచేస్తామని రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొగాకువేలంకేంద్ర ఫీల్డ్ ఆఫీసర్ అశ్విన్, రైతుసంఘ నాయకులు మూలి వెంగయ్య, కౌలురైతుసంఘ నాయకుడు లక్ష్మీపతి, రైతులు పాల్గొన్నారు.

## ఆనం సమక్షంలో సభ్యత్వం తీసుకున్న యర్రమల

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో మర్రిపాడు మండలం భీమవరం సొసైటీ మాజీ అధ్యక్షులు యర్రముల చిన్నారెడ్డి సోమవారం టీడీపీ జీవితకాల సభ్యత్వాన్ని తీసుకున్నారు. అందుకు మంత్రి ఆనం ఆయనను అభినందించారు. టీడీపీ సభ్యత్వాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మంత్రి ఆనంకు వివరించారు.

# మా భూమి కోట్లు చేస్తుంది.. మీరేమో లక్షలు ఇస్తామంటున్నారు..

### న్యాయం చేయాలంటూ పంటపాలెం రైతులు ఆర్డీవోకు వినతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మాభూమి కోట్ల రూపాయలు చేస్తుంది మీరేమో సాగరమాల ప్రాజెక్టు పేరుతో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు మా భూములు భూసేకరణ చేసి లక్షల్లో నష్టపరిహారం ఇస్తామని చెబుతున్నారంటూ ఇది న్యాయమా అని పంటపాలెం గ్రామ రైతులు జిల్లా రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. సోమవారం రైతులు అధికారులను కలిసి తమ సమస్యను తెలియజేశారు. కృష్ణపట్నం పోర్టు రోడ్డు మార్గంలో సరిగ్గా ఏడు సంవత్సరాల క్రితం బంగే ఆయిల్ ఉత్పత్తి కర్మాగారం ఎకరా పొలాన్ని 91లక్ష రూపాయలకు కొనుగోలు చేసుకుని అవసరమైన భూమి తీసుకుని నిర్మాణం చేసుకుంది. ఆ ఫ్యాక్టరీ పక్కనే మాభూమితీసుకుంటూ ఎకరాకు 48 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పడం అధర్మం కాదా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈపూరు బిట్ - 1బి సర్వే నెంబర్లు 321/బి, 326 327 లో పంటపాలెం రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కలిసి తమ బాధ తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్డీవో అనూషను రైతులు కలిసి తమ ఆవేదన తెలియజేశామని రైతులు తెలిపారు. అలైన్మెంట్ మార్పుతోపాటు నష్టపరిహారం మార్కెట్ విలువకు తగినట్టుగా ఇవ్వాలని ఆర్డీవోను కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ బిసి రైతు ఉద్యమ నాయకులు తిన్నెల పూడి సిద్ధు రైతుల పోరాటానికి అండగా నిలిచి రైతులకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. రైతుల అంగీకారం లేకుండానే 30 అడుగుల ఎత్తులో ఫ్లై ఓవర్ నిర్మాణం చేయడం వల్ల రైతుల భూములు అవుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఐదెకరాల 50 సెంట్లు భూమికి రైతుల డిమాండ్ మేరకు నష్ట పరిహారం చెల్లించాలని ఆర్డీవోకు చెప్పడం జరిగింది. పేద రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని లేదంటే ఆత్మహత్యలు శరణ్యమని రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయండి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వచ్చేనెల 5, 6, 7, 8వ తేదీల్లో కాకినాడలో నిర్వహించే యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేషులు, చలపతిలు పేర్కొన్నారు. స్వర్ణోత్సవ మహాసభల సందర్భంగా నిర్వహించే ప్రచారజాత సోమ వారం రాత్రి ఉదయగిరికి చేరుకొంది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సర్కిల్ నుంచి జూనియర్ కళాశాల వరకు నినాదాలతో కూడిన ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. యూటీఎఫ్ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించే స్వర్ణోత్సవ మహాసభలకు ప్రతిఒక్కరు హాజరు కావాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాత ప్రభుత్వంలో నిలిచిన ఆర్థిక బకా యిలను చెల్లించడంతోపాటు పీఆర్సీ కవి షన్ వేసి ఐఆర్ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతయ్య, సుబ్బారెడ్డి, పణిరాజ్, రామకృష్ణ, ఉదయ్ కుమార్, దస్తగిరిఅహ్మద్, రామిరెడ్డి, హనీఫ్, వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం సందర్భంగా మల్లికార్జున స్వామి దర్శన వేళలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** 2025 నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా దేవస్థానంకు వచ్చు భక్తులకు జనవరి 1వ తేదీన బుధవారం ఉదయం 05.00ల నుండి మధ్యాహ్నం 01.00 వరకు తిరిగి సాయంత్రం 05.00 నుండి రాత్రి 09.00 వరకు భక్తులకు శ్రీవార్ల దర్శనం కల్పించబడును అని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేయు సందర్భంగా భక్తుల సౌకర్యార్థం దర్శనం క్యూ లైన్, త్రాగునీరు, ఉచిత ప్రసాదం, చలువ పందిరి, అన్నప్రసాద వితరణ, శ్రీ వార్ల లడ్డు, పులిహోర ప్రసాద విక్రయంకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థాన ప్రాంగణం, మాడ వీధులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్య సిబ్బందికి సూచనలు చేశారు. త్వరితగతిన భక్తులు శ్రీ వార్లను దర్శించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు. భక్తులు రద్దీ దృష్ట్యా శ్రీ స్వామి అమ్మవార్లకు జరుగు ప్రత్యేక పూజలు సమయానుకూలంగా నిర్వహించబడును. నూతన సంవత్సరం సందర్భంగా శ్రీవార్ల నిత్య కల్యాణం రాత్రి 7.00లకు, అనంతరం రాత్రి 9.00లకు శ్రీ స్వామి అమ్మవార్ల వెండి నంది సేవ గ్రామోత్సవం జరుగును. నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి కోరారు.

## బీజేపీ మండల అధ్యక్షునిగా గుంజి శ్రీనివాసులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీవినగర్ మండల బిజెపి కార్యాలయంలో నెల్లూరు జిల్లా ఎలక్షన్ కమిటీ ఏఆర్ఓ వెంపు లూరిభాస్కర్ గౌడ్, మండల ఆర్ఓ మారు బోయిన శ్రీనివా సులు మండల ఎన్నిక కార్యక్ర మాన్ని నిర్వహించి, నక్కా సత్య నారాయణ ఏటూరి ఏడుకొండలు మామిడి వంశీ మద్దతు తెలుపగా బూత్ అధ్యక్షులు అందరి ఆమోదంతో గుంజి శ్రీనివాసుల్ని ఏకగ్రీవంగా బీవినగర్ మండలం (20, 21, 22, 23, 24, డివిజన్ల) అధ్యక్షునిగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి యర్రబోలు రాజేష ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్ సీనియర్ బీజేపీ నాయకులు గెట్టి బోయిన పెద్ద రోశయ్య, బి.శివ లక్ష్మమ్మ, దేవి రెడ్డి హరిచంద్ర రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా వెంకటరమణ బత్తల మల్లికార్జున భవన నిర్మాణకార్మిక సంఘం కన్వీనర్ గద్దమడుగు రమేష్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్టాండ్లలోకి వెళ్లే మార్గాలను శుభ్రపరచాలి

### కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన నూనె మల్లికార్జున్ యాదవ్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మద్రాసు బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై వ్యాపారస్తులు ఆక్రమిస్తూ ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారని దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నా యని రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని బస్టాండ్కు ఎక్కువగా ప్రయాణికులు రానున్నందున బస్టాండ్లోకి వెళ్లే మార్గాలను శు భ్రపరచాలని ఆక్రమణలను తొలగించాలని కోరుతూ సోమవారం నగరపాల సంస్థ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ సూర్య తేజకు నగర కోఆప్షన్ నెంబర్, జిల్లా జనసేన సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ విజ్ఞప్తి చేశారు. నగరంలోని మరమ్మతులకు గురైన రహదారులను బాగు చేయాలని, మట్టి రోడ్ల స్థానంలో సిసి రోడ్లు నిర్మించాలని దోమల సమస్య పై దృష్టి సారించాలని నగరంలో నెలకొని ఉన్న సమస్యల పట్ల కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించాలని ఆయన తన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గురుకుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ ప్రతిభాపోటీలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల యందు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండలంలోని 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సైన్స్ ఫెయిర్ సంబంధించి సైదాపురం మండల ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ విచ్చేసి ప్రతిభ పోటీలను నిర్వహించారు. ఈ ప్రతిభ పోటీల్లో వ్యక్తిగత ప్రాజెక్టుల్లో జడ పార్థసారథి మొదటి స్థానంలో ప్రతిభ చాటడం జరిగింది. అయితే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.స్టీఫెన్, షేక్ సైలూస్ ప్రాజెక్టులో ప్రతిభ చాటారు. విద్యార్థులకే కాకుండా ఉపాధ్యా యులకు కూడా ఉపాధ్యాయ ప్రాజెక్టు పోటీలు నిర్వహించారు. ఈ పోటీ ల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపూడి ఉపాధ్యాయుడు ఎ.శివకృష్ణ ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి వన్ ఎ.దయాకర్ రావు మండల విద్యాశాఖ వి.సుప్రియ ప్రధానోపాధ్యాయులు వాసుదేవ్ రావు సైన్సు ఉపాధ్యాయులు, ఎదుటట్లు పాల్గొన్నారు.

## పారిశుధ్యం మెరుగుకు చర్యలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం పంచాయతీలో ఎంపీటీసీ గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి, సర్పంచ్ గొల్లపల్లి కల్పన ఆధ్వర్యంలో సోమ వారం సిబ్బంది పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పంచాయతీలోని ఎస్సీ, బీసీ కాలనీలతోపాటు గ్రామంలో వీధు లను, మంచినీటి పథకాల వద్ద శు భ్రం చేసి బ్లీచింగ్ చల్లడం జరిగిం దన్నారు. మురుగు కాలువల్లో పూడిక తీసినట్లు తెలిపారు. కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి నాగూర్‌బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 31 రాత్రి రోడ్లపై కేకుకోసినా, బహిరంగ మద్యం పార్టీలు చేస్తే కేసులు నమోదు

### పొదలకూరు సీఐ ఎ.శివరామకృష్ణారెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** నూతన సంవ త్సర వేడుకలను సామాన్య ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా సంతో షంగా జరుపుకోవాలని పొదలకూరు సీఐ ఎ.శివరామకృష్ణారెడ్డి తెలిపారు. సోమ వారం సర్కిల్ కార్యాలయంలో మాట్లాడు తూ.. 31 రాత్రి రోడ్లపై కేకుకోసినా, బహిరంగ మద్యం పార్టీలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, వాహనాలకు సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దాలు చేసినా చర్యలు తీసుంటామని హెచ్చరించారు. అధిక శబ్దాలతో హోరెత్తించినా, విన్యాసాలు చేసినా, బాణసంచా కాల్చినా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అల్లరి మూకలు, ఆకతాయిలు నియంత్రణకు పోలీసు నిఘా ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లినా, మైనర్లు బైకులు నడిపినా చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సంతోష వాతావరణంలో సంబరాలు చేసుకునేలా చూడాలన్నారు. వేడుకలు అందరికీ ఆమోదయోగ్యంగా, ఆహ్లాదకరంగా, ఆరోగ్యంగా, హాని రహితంగా ఉండాలని కోరారు. ప్రజలు ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలు నిబంధనలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# 2029నాటికి మహిళలందరికీ ఉపాధి లక్ష్యం

**● ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తకావాలి ● మెప్మా జిల్లా పి.డి రాధమ్మ**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** 2029 నాటికి మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు స్వయం ఉపాధికల్పించాలని, ఇంటికి ఒక్కరిని పారిశ్రామికవేత్తను తయారుచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నెల్లూరు జిల్లా మెప్మా ప్రాజెక్ట్‌డైరెక్టర్ ఏ.రాధమ్మ పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరులోని మెప్మాకార్యాలయంలో ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్ యాప్‌పట్ల అవగాహన, 100రోజుల ప్రత్యేక కార్యక్రమ సమాక్షా సమావేశంను స్థానిక సీఎంఎం జి.మాధవి ఆధ్వర్యంలో రీసోర్స్‌పర్సన్స్‌తో ఏర్పాటు చేయగా పీడీ రాధమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ మెప్మా ద్వారా పేదరికనిర్మూలనా లక్ష్యంగా కాగా ఇప్పటికే ప్రభుత్వ సాయం, బ్యాంకుల రుణాలద్వారా చాలా మార్పు లభించిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యసాధనకు 100రోజుల కార్యక్రమం అమలుకు ఆర్‌పిలు శ్రద్ధగా పట్టుదలగా చిత్తశుద్ధిగా పనిచేయాలని ఆమె కోరారు. నాన్‌లక్షాధికారిణిలను లక్ష్యాధికారులుగా, లక్షాధికారులను సూక్ష్మస్థాయి వ్యాపారవేత్తలుగా, సూక్ష్మస్థాయి వ్యాపారవేత్తలను చిన్నస్థాయి వ్యాపారవేత్తలుగా, అనంతరం స్థూల స్థాయి వ్యాపారవేత్తలు, అనంతరం పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక కార్యక్రమం రూపొందించారన్నారు. స్వయం సహాయక సంఘాలను పంచసూత్రాల అమలు, ఆర్థికనిర్వహణ, జీవనోపాధులు పెంపుదలలను పరిగణిస్తూ మార్కులు కేటాయించి గ్రేడింగ్ ఇస్తామన్నారు. తద్వారా వారికి ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఆర్‌పిలు అందుకు తమవంతుగా ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని రాధమ్మ సూచించారు. బ్యాంకుల ద్వారా స్వయం ఉపాధికి




రుణాలు విరివిగా పొందాలని, బ్యాంకర్లు బాగా సహకరిస్తున్నారని, అయితే పొందిన రుణాలను నిర్ణీతగడువు ప్రకారం చెల్లించాలని ఆమె కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మెప్మా సంస్థ వివిద విభాగాల ద్వారా నిర్ధేశించుకున్న లక్ష్యాలను సాధించేలా 100రోజుల ప్రణాళికాకార్యక్రమం ఉందంటూ ఆమె వివరించారు. బ్యాంకర్లు మాట్లాడుతూ.. ఆత్మకూరులో సిఎంఎం మాధవి ప్రత్యేకశ్రద్ధతో చిత్తశుద్ధిలో కృషిచేస్తూ రుణాలు విరివిగా మంజూరు చేయిస్తుందని, రికవరీ కూడా అత్యంత సక్రమంగా చేయిస్తుందని అందరి కరతాళధ్వనుల మధ్య పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఐ.బి అంకయ్య, ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు మేనేజర్ కె.హరిబాబు, స్టేట్‌బ్యాంక్ మేనేజర్ ఎం.డి.మున్వర్, ఇండియన్‌బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, కెనరాబ్యాంక్1 మేనేజర్ వెంకటేష్, కెనరాబ్యాంక్2 మేనేజర్ రాజీవ్, డిసిసిబి మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్‌ఆఫీసర్ మల్లికార్జున, సమాఖ్య రీసోర్స్‌పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో రికార్డుస్థాయి టీడీపీ సభ్యత్వనమోదు

**రాష్ట్రంలో 3వస్థానంకు చేరిన ఆత్మకూరు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం సభ్యత్వనమోదు కార్యక్రమం అత్యంత జోరుగా సాగుతున్న పరిస్థితి తెల్సిందేకాగా రికార్డు స్తాయిలో నమోదై సోమవారం పరిశీలిస్తే రాష్ట్రంలోనే ఆత్మకూరు నియోజకవర్గం సభ్యత్వ నమోదులో మూడవస్థానంలో నిలిచింది. ఈనియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండలాలవారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించి తెలుగుదేశం సభ్యత్వ నమోదును లక్ష్యంకన్నా అధికంగా చేయాలని సూచించడంతో నియోజకవర్గంలోని ఆత్మకూరు అర్బన్, ఆత్మకూరు రూరల్, మర్రిపాడు, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల, సంగం మండలాల్లో రాష్ట్ర, నియోజకవర్గ, పట్టణ, మండ, గ్రామస్థాయి నాయకులు రెట్టింపు ఉత్సాహంతో ఊరూవాడా పర్యటిస్తూ ఆన్‌లైన్‌ద్వారా ఓటర్లను టిడిపి సభ్యులుగా చేర్చుతున్నారు. అత్యధికంగా అందరూ స్వచ్ఛందంగా టిడిపి సభ్యత్వం పొందుతున్నారు. ముఖ్యమంత్రి, టిడిపి జాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి, పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబుల ఆదేశాలు, ఇక్కడ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచి ఉండడంతో నాయకులు ఉత్సాహంగా తెలుగుదేశం సభ్యత్వాలు నమోదు చేయిస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2లక్షలా16వేల మందికాగా ఆత్మకూరులో 1,30,000 సభ్యత్వాలు నమోదయ్యాయి. ఇప్పటివరకు చూస్తే రాష్ట్రంలో టిడిపి సభ్యత్వంలో తొలిపది స్థానాల్లో ఆత్మకూరు నిలిచింది. మొదటి స్థానం పాలకొల్లు, రెండవస్థానం నెల్లూరు జిటీ, మూడవస్థానం ఆత్మకూరు, నాలుగవస్థానంలో రాజంపేట నియోజకవర్గం నిలిచిందని ఆపార్టీ వర్గాలద్వారా తెలిసింది. ఐదవస్తానంలో కుప్పం, ఆరవస్థానంలో గురజాల, ఏడవస్థానంలో మంగళగిరి, ఎనిమిదవస్థానంలో వినుకొండ, తొమ్మిదవ స్థానంలో ఉండి, 10వస్థానంలో కళ్యాణదుర్గం నియోజకవర్గాలున్నాయి. ఆత్మకూరు నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వనమోదులో పోటాపోటీగా చేయిస్తున్నారని, నియోజకవర్గ లక్ష్యాన్ని అధిగమించాలనే పట్టుదలగా సాగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రథమస్థానం పొందాలన్న లక్ష్యంగా అందరూ పట్టుదలగా తెలుగుదేశం సభ్యత్వనయోదు కార్యక్రమం సాగిస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఇతర నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, ఇందూరు వెంకటరమణారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, చల్లా రవికుమార్‌రెడ్డి, తదితరులు, ఆయా వార్డుల టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు ముమ్మరంగా సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, నియోజకవర్గ టిడిపి నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి తదితరులతోపాటు ఆయా మండలాల టిడిపి నాయకులు, ఆత్మకూరు మండలంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, తదితరులంతా మంత్రి ఆనం ఆదేశాలమేరకు టిడిపి సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోనే ఆత్మకూరు నియోజకవర్గాన్ని ప్రథమస్థానంలో నిలపాలన్న సంకల్పంతో వారంతా కార్యక్రమాన్ని సాగిస్తున్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి : సీఐ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నూతనసంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చూడాలని ఆత్మకూరు సిఐ జి.గంగాధర్ సూచించారు. ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొలుత ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత నూతనసంవత్సరం వేడుకల్లో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్డుపై



కేక్‌ల కటింగ్ చయరాదని, బహిరంగప్రదేశాల్లో స్పీకర్లు ఏర్పాటు చేయరాదన్నారు. మద్యం తాగి బైక్‌లు నడిపినా, ప్రజలకు అసౌకర్యం కల్పించినా కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. వేడుకలపేరుతో బైక్‌లు, కార్ల రైడింగ్‌లు చేసినా, పట్టణంలో, రోడ్లపై హంగామా సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్‌పి ఆదేశాలమేరకు నూతన సంవత్సర వేడుకలను అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతున్నామని సిఐ గంగాధర్ కోరారు. ఈసమావేశంలో ఎస్‌ఐ షేక్ జిలానీ పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు ఎస్ఐ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలు పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉక్షించేదిలేదని ఎస్‌ఐ లతిపున్నిసా హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జలదంకి మండలంలో నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా స్పెషల్ డ్రైవ్ చేపట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని జనాలు ఎక్కడ గుంపులు గుంపులుగా ఉండరాదని, 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్‌ఐ హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ వాహనాలు నడిపితే పట్టుబడితే జైలు శిక్ష పడుతుందని ఆమె పేర్కొన్నారు. జలదంకి మండలంలోని రహదారి కూడలి ప్రాంతాల్లో పోలీస్ పహార ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ ఘటన లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని జలదంకి ఎస్‌ఐ సూచించారు.

## న్యూ ఇయర్ వేడుకల్లోహద్దు మీరితే చర్యలు తప్పవు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని ఉదయగిరి సీఐ ఎన్.వెంకటరావు, ఎస్‌ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డిలు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అనుమతుల్లేకుండా డీజేలు ఏర్పాటు చేయరాదని, బాణసంచా పేల్చరాదన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా రోడ్లపై వేడుకలు నిర్వహిం చరాదన్నారు. మహిళల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు మహిళలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## నగరంలో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ముత్తుకూరు రోడ్డు, మినీ బైపాస్ రోడ్డు, ఆత్మకూరు బస్టాండు, రైల్వే స్టేషన్ రోడ్డు, రైల్వే అండర్ బ్రిడ్జి, బట్వాడి పాలెం తదితర ప్రాంతాలలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ డివిజన్ల పరిధిలో పారిశుద్ధ కార్మికుల హాజరు తనిఖీ చేశారు. చిల్డ్రన్స్ పార్కు, పాత మున్సిపల్ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ప్రాంతాలలోడ్రైన్ కాలువల పూడికతీత, దోమల నివారణకు మందు పిచికారి అంశాలను డాక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

## మర్రిపాడులో ఏఎస్ఈ డైరీల ఆవిష్కరణ

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ (ఏఎస్ఈ) టీమ్ ఉద్యోగుల నూతన సంవత్సర డైరీలను ఎంపీడీఓ నాగేశ్వర ప్రసాద్, పంచాయతీ రాజ్ ఏఈ వాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ టీమ్ నూతన డైరీ ఆవిష్కరణలో భాగంగా 2025 సంవత్సరంలో మీ సేవలు ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం పంచాయతీరాజ్ ఏఈ వాసు మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిబ్బంది అంత వృత్తిలో కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. ఇంజనీరింగ్ సిబ్బంది అంత ఒక యూనియన్‌గా నిలబడి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఏఎస్ఈ టీమ్ మండల్ ప్రెసిడెంట్ కె.వెంకటేష్ టీం సిబ్బందికి డైరీలు బహుకరించారు.



# సమస్యల పరిష్కారం ఏదీ..?



- తూతు మంత్రంగా ప్రజా ఫిర్యాదుల వేధిక పరిష్కార వేదిక నిర్వహణ
- అధికారుల మధ్య లోపించిన సమన్వయం
- తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్..
- గ్రీవెన్స్‌కు డుమ్మా కోడుతున్న అధికారులు
- నిరాశగా వెనుదిరుగుతున్న ప్రజలు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రజలు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం అబ్బాసుపాలు అవుతుంది. అధికారులు సక్రమంగా హాజరు కాకపోవడంతో ప్రజలు సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజా ఫిర్యాదులు సేకరించి వాటి సమస్యకు పరిష్కారం చూపాల్సి ఉంది. అయితే అధికారులు ప్రజల సమస్యలపై ఉదాసీనంగా వ్యవహరిస్తూ డుమ్మ కొడుతుండడంతో తాసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయానికి ఫిర్యాదులు అందించడానికి వచ్చిన ప్రజలు నిరాశగా వెన్ను తిరుగుతున్నారు.

### కొరవడిన పర్య వేక్షణ

ఉన్నత అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో అధికారులు ప్రజాఫిర్యాదుల వేదికకు హాజరుకావడం లేదు. సోమవారం ఉదయం 11:40 నిమిషాలకు జలదంకి మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు లేక కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. కేవలం తహసిల్దార్‌తోపాటు మరో ముగ్గురు అధికారులు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో 11-50 నిమిషాలైనా అక్కడ ఒక్క అంగన్వాడి సూపర్వైజర్ తప్ప ఎంపీడీవోతోపాటు ఏ అధికారి హాజరుకాలేదు మండలంలో 28 ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణ తాగునీటి




సరఫరా, గ్రామీణ ఉపాధి హామీ పథకం, సాంఘిక సంక్షేమం, హౌసింగ్, వైద్య, పశు సంవర్ధక శాఖ, ఐసిడిఎస్, ఆర్ అండ్ బి తదితరుల శాఖల అధికారులు కీలకంగా ఉండి ప్రజా వినతలు సేకరించాల్సి ఉంది. గత నాలుగు వారాలు నుండి అధికారులు లేక ఫిర్యాదులు వేదిక వెలవెలబోతుంది ప్రజా సమస్యలు మాత్రం తీరడం లేదు వాటిని అధికారులు గాలికి వదిలేశారు. మండలంలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమం సక్రమంగా జరగకపోవడం లేదని.. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ఇక్కడ అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ప్రజలు సమస్యలు కూడా త్వరితగతిన పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌కు ఫిర్యాదులు వెల్లువ : డీటీసీ డీఎస్పీ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంకు అర్జీదారులు క్యూ కట్టారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు డీటీసీ డీఎస్పీ గిరిధర్ రావు ఆధ్వర్యంలో నెల్లూరు నగరంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 52 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో :**

▸▸బాలాజీ నగర్ పరిధికి చెందిన వ్యక్తి యొక్క ఇన్స్టాగ్రాంకు అసభ్యకరంగా మెసేజ్‌లు పెడుతూ అనామకులు బెదిరిస్తున్నారని, తద్వారా బార్యాభర్తలకు మనస్పర్ధలు వచ్చి విడిపోయామని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸▸ నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళ, తన భర్త కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు, తన పక్కింటి వారు అయిన నరసయ్య, దేవేంద్ర, దేవసేనలు తన పట్ల కుల వివక్ష చూపుతున్నారని, నరసయ్య అనే వ్యక్తి లైంగికంగా వేధిస్తున్నాడని, వారి నుండి రక్షణ కల్పించాలని వేడుకున్నారు. నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళ తన కుమార్తె అనుమానాస్పదంగా మరణించినట్లు, అత్తమామలు వేధింపులతో చనిపోయారని, పూర్తిగా విచారించి, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

▸▸వేదాయపాలెం పరిధికి చెందిన మహిళను అదే ప్రాంతానికి చెందిన నరేంద్ర అనే వ్యక్తి సైనిక కుటుంబాలకు చెందిన భూములను రెవిన్యూ రికార్డులలో నమోదు చేయిస్తానని నమ్మించి, డబ్బులకు తీసుకొని మోసం చేసాడని న్యాయం చేయాలని కోరారు.నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళను భర్త, అత్తమామలు పిల్లల గురించి పట్టించుకోకుండా వేధిస్తున్నారని, కౌన్సెలింగ్ నిర్వహించి కాపురాన్ని చక్కదిద్దాలని విన్నవించారు.

▸▸బాలాజీ నగర్ పరిధికి చెందిన మహిళ ప్రేమ వివాహం చేసుకున్నట్లు, చెడు వ్యసనాలకు బానిసై వేదిస్తూ, పిల్లలను, నన్ను చంపుతానని బెదిరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా కుష్టు, ఎయిడ్స్, టీబి నియంత్రణ అధికారి ఎస్కే డాక్టర్ ఖాదర్ వలీ తెలిపారు. సోమవారం కుష్టు వ్యాధిపై స్థానికంగా జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్లో జరిగినటు వంటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జనవరి 20వ తేదీ నుండి జరుగు ఎల్‌సీడీసీ ప్రోగ్రాం సక్రమంగా జరిగేటట్లు చూడాలని కోరారు. ఇందు కోసం ప్రతి పీహెచ్‌సీ పరిధిలో ముందస్తు ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో ఉన్నటువంట ప్రతి నెల పీహెచ్‌సీలలో డీపీఎంఆర్ క్యాంపును జరిగేటట్లు చూడవలని ఆదేశించారు. అంగవైకల్యం ఉన్న కేసులను శాస్త్ర చికిత్సలకు ఎలిజిబిలిటీ ఉన్నట్లయితే వాటిని డీఎఫ్ఐటికి పంపాలని కోరారు. డీపీఎంఓలు వారి పరిధిలో ఉన్నటువంటి జీరో పిఆర్ వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విధిగా సందర్శించి అందులో కొత్త కేసులు కనుగొనుటకు ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. కొత్త కేసులు గుర్తించిన వెంటనే కనీసం 20 మందికి పీవీపీ మింగించాలని సూచించారు. ఈ సమస్యను పలువురు అధికారులు పాల్గొన్నారు.



## చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న లారీ స్వాధీనం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బెంగుళూరు నుంచి కావలికి చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న మినీ లారీని సోమవారం ఉదయగిరి సీఐ ఎన్.వెంకటరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకొన్నారు. వివరాల మేరకు.. దుత్తలూరు మండలం నందిపాడు సెంటర్లోని 565 జాతీయ రహదారిపై సీఐ వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో బెంగుళూరు నుంచి కావలికి చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న మినీ లారీ వారిని గమనించి ఉదయగిరి వైపు దారి మళ్లించారు. దాంతో సీఐ లారీని వెంబండించి ఉదయగిరి ఆనకట్ట సమీపంలో స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి స్వాధీనం చేసుకొన్న లారీలోని 80 డ్రమ్ముల్లోని సుమారు 10 టన్నుల చికెన్ వ్యర్థాలను ఉదయగిరి పట్టణ సమీపంలోని డంపింగ్ యార్డు వద్ద గుంత తీసి అందులో వేసి పూడ్చివేయించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## గ్రీవెన్స్ డే కు అర్జీల వెల్లువ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే కు ప్రజలు పలు సమస్యలపై భారీగా మండల రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నారు. దగదర్తి మండలంలో పలు సమస్యలపై వచ్చిన ప్రజలకు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు వారి సోదరులు మాలేపాటి సుధాకర్ ప్రజల సమస్యలపై దగదర్తి తహసిల్దార్‌తో మాట్లాడారు. గత ప్రభుత్వంలో వైసిపి వారు చేసిన భూకబ్జాలపై,పలు సమస్యలపై అధికారులు చొరవ తీసుకొని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజల తరఫున మాలేపాటి సుబ్బరాయుడు అధికారులకు తెలియజేశారు. పలు సమస్యలపై వచ్చిన అర్జీదారులకు మాలేపాటి భోజనవసతులను ప్రతి సోమవారం లాగానే ఏర్పాటు చేయడం జరిగింది.

## పెన్షనర్లు లైవ్‌సర్టిఫికేట్లు అందజేయాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులుగా రిటైర్డ్ అయిన పెన్షనర్లు తప్పకుండా లైవ్‌సర్టిఫికేట్లు అందజేయాలని ఆత్మకూరు సబ్‌ట్రెజరి ఆఫీసర్ ఎన్.వి.రవి పేర్కొన్నారు. జనవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీలోగా పెన్షనర్లు తమ లైవ్ సర్టిఫికేట్లను తమ కార్యలయంలో అందజేయాలని ఆయన పేర్కొన్నారు. లైవ్‌సర్టిఫికేట్లు అందజేస్తే వారి పెన్షన్ ఆగకుండా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని రవి కోరారు.

## నేడు న్యాయవాదుల కోర్టు విధులు బహిష్కరణ

**నెల్లూరు (లీగల్), మేజర్‌న్యూస్ :** అనంతపురం బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది వివి శేషాద్రి ఆకస్మిక మరణానికి కారకులైన అక్కడి పోలీసు సీఐ, ఎస్ఐలు చేసిన వేధింపులను నిరసిస్తూ నెల్లూరు న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులు బహిష్కరించాలని సోమవారం నిర్ణయించారు. నెల్లూరు బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు, అలాగే లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలు న్యాయవాది సుదర్శన్ రెడ్డి పట్ల చేసిన వేధింపులను కూడా ఖండిస్తున్నట్లు సమావేశంలో పేర్కొన్నారు.

కోర్టు విధుల బహిష్కరణకు న్యాయవాదులందరూ సహకరించాలని నెల్లూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సుందరయ్య యాదవ్ కోరారు.